# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 02 జనవరి 2026


## జిల్లా కలెక్టర్‌చే గోడపత్రిక ఆవిష్కరణ

**మదనపల్లి, జనవరి 01 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం సాయంత్రం రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 01 నుండి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం రహదారులపై ప్రమాదాలను నివారించడం అన్నారు. జిల్లా ప్రజలందరూ రహదారుల భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి ప్రసాద్, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో పలు దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

**రామసముద్రం జనవరి 1 ప్రభాతవార్త**

రామసముద్రం మండలం లో నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. ఆలయాలను గ్రామస్థులు విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు. మండలం ప్రజలు ఉదయాన్నే ఆలయానికి వెళ్లి దేవ దేవతలను దర్శించుకున్నారు. ఆలయాల ప్రధాన అర్చకులు, పూజారులు స్వామి వార్లను, అమ్మవార్లను అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వాటర్ గ్రిడ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి

**కడప, జనవరి 1 ప్రభాతవార్త :**

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల నియోజకవర్గ గ్రామాలకు తాగునీరందించే వాటర్ గ్రిడ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై.. రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ ప్రాజెక్టు మేనేజర్లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగు నీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రాజెక్టు పనులను కూడా దాదాపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ మొదటి వారంలోపే పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభోత్సవంకు సిద్ధం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరమైన వనరులను సమకూర్చుకుని తక్షణమే పూర్తి చేయాలన్నారు. కాగా కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా పులివెందుల నియోజకవర్గంలో 109 గ్రామ పంచాయతీలలోని 299 గ్రామాలలోని 5.36 లక్షల జనాభా తోపాటు 7 రకాలైన ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన 135 లిశిదిదీ ల



మంచి నీటిని నిరంతరాయముగా నీరు అందించే ఉద్దేశ్యంతో పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో 1 ఇంటెక్ వాల్, 188 OHSR ల నిర్మాణము, 6 OHBR,.7 GLSR, 10 GLBR లు అలాగే.. 65 MLD, 14 మధ్యంతర సంప్ లు కలిపి మొత్తం 225 నిర్మాణాలు పూర్తి చే యాల్సి ఉండగా.. ఇప్పటికి 200 లకు పైగా నిర్మాణాలు పూర్తి చేయడమైందన్నారు. ఈ ప్రాజెక్టు కు సంబంధించి దాదాపు 2000 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేయడం ద్వారా ఇంటింటికి పార్నపల్లె నీటిని కుళాయి కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించనుంది. కాగా ఈ పనులను డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఇంకా కొద్దిమేర పెండింగ్ లో ఉన్న ఫినిషింగ్ పనుల అసంపూర్తిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ నెల మొదటి వారంలో అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఈఈ శ్రీనివాసులు, డీఈఈలు కిరణ్ కుమార్ రెడ్డి, అంజలీ దేవి, ఎంఈఐఎల్ ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి మహిళలను తాళ్లతో కట్ట వేసి...

## బీగాలు పగలగొట్టి బంగారం చోరీ.

దొంగల కోసం గాలిస్తున్న పోలీసులు..

**ఓబులవారిపల్లి జనవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ఓబులవారి పల్లిలో సినీ పక్కిలో జరిగిన విధంగా పోలీస్ స్టేషన్ కోతవేటు దూరంలో కల్లాల మిట్ట గ్రామ సమీపాన ఇంటిలో. నివసిస్తున్న ఇరువురు మహిళలు ఇంటిలోకి గుర్తు తెలియని దొంగలు మూతికి గుడ్డ కట్టుకొని ప్రవేశించి నిద్రిస్తున్న మహిళల నోట్లో గుడ్డ పెట్టి తాళ్లతో కట్ట వేసి రూమ్ బేగాలు పగలగొట్టి బీరువా బీగాలు పగలగొట్టి అందులో ఉన్న ఎనిమిది తులాల బంగారాన్ని 35000 నగదు మహిళలు మెడలో ఉన్న బంగారు నగలను చోరీ చేసుకుని వెళ్ళినట్లు రైల్వే కోడూరు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చోరీ ఎలా జరిగింది తదితర విషయాలను మహిళలని అడిగి ఇంటిలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఈ వెంట ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు ఏఎస్ఐ వెంకటరమణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## సమిష్టి కృషితో అభివృద్ధికి పాటుపడదాం

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



**రాజంపేట, జనవరి1 ప్రభాతవార్త**

నూతన సంవత్సరంలో అధికారులు, పార్టీ నాయకులు సమిష్టి కృషిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న పలువురు ఉన్నతాధికారులు ,వివిధ శాఖల అధికారులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని జగన్మోహన్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులకు నిరంతరం అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

**మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :**

అన్నమయ్యజిల్లా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మదనపల్లె పరిపాలన కేంద్రంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్ చాంబర్‌లో వేదపండితులు వేదమంత్రాలతో కలెక్టర్‌ను స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం 2026లో అన్నమయ్య జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ఆకాక్షించారు. మదనపల్లె పరిపాలన కేంద్రం నుంచి జిల్లా పరిపాలన బాధ్యతలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని తంబళ్ళపల్లె, రాయచోటి, మదనపల్లె, పీలేరు, పుంగనూరు ఐదు నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజాసమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులు వేగవంతానికి చర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం కలెక్టర్‌ను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జిల్లా ఎస్‌పి దీరజ్‌కనుబిలి, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, జిల్లాస్థాయి అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్‌పి

## జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు ఆహ్వానం



**కడప కార్పొరేషన్ జనవరి 1 ప్రభాతవార్త:**

69వ స్కూల్ గేమ్స్ అండర్ 14 జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ జనవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జమ్మలమడుగు నందలి బాలికల ప్రభుత్వ కళాశాలలో పోటీలు జరగనున్నాయనీ టోర్నమెంట్ ఆర్గనైజర్ శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కలిసి అండర్ 14 బాలికల జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ ప్రపంచవ్యాప్తంగా ఆడే క్రీడా అని అన్నారు. జనవరి 5 నుంచి జమ్మలమడుగులో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు 30 రాష్ట్రాల నుండి 367 మంది క్రీడాకారులు 67 మంది కోచ్ మేనేజర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. నిర్మలకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో పిఈటి సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి అగ్గిరప్ప, రాయుడు నాగరాజు రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

# జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి





**కడప క్రైం, జనవరి 1, ప్రభాతవార్త:**

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా దేవాదాయ శాఖకు చెందిన వేదపండితులు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌కు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం జిల్లా ఎస్పీ నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు ఎస్పీకి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలని, పోలీసుశాఖ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనే విధంగా సమర్థవంతంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని ప్రజలందరికీ మంచి సేవలందిస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను మరంత పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. మరింత సమర్థవంతమైన పోలీసింగ్‌తో 2026లో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ద్విచక్ర వాహనాలలో వెళ్లేటప్పుడు పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా, క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ప్రజలకు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్‌ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీటీసీడీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలింత మృతి చెందటంతో బాధితులు ఆస్పత్రి ఎదుట ఆందోళన

**మదనపల్లెక్రైమ్, జనవరి 1 ప్రభాతవార్త.**

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో కాన్పు అయిన ఓ బాలింత వారం రోజుల తర్వాత మృతి చెందడంతో, బాలింత కుటుంబసభ్యులు, మాలమహానాడు నాయకులతో కలిసి గురువారం రాత్రి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి చెందింది అంటూ నిరసన వ్యక్తం చేశారు. బాలింత కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరుజిల్లా పెద్దపంజాణి మండలం కరసనపల్లె పంచాయతీ మిట్టపల్లెకు చెందిన భాస్కర్ భార్య గగన శ్రీ(23) మొదటి కాన్పు కోసం గత నెల 24న మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చేరింది. కాన్పు కష్టం కావడంతో 25న వైద్యులు శస్త్రచికిత్స చేసి మగబిడ్డను బయటకు తీశారు. ప్రసవానంతర చికిత్సల కోసం ఆస్పత్రి మెటర్నిటీ వార్డులో ఉంచి చికిత్సలు అందించారు. వారంరోజులపాటు చికిత్సలు పొందిన అనంతరం గురువారం గగన శ్రీని డిశ్చార్జి చేస్తామని కుటుంబసభ్యులకు చెప్పారు. అందులో భాగంగా ఆమెకు కుట్లు తొలగించి డిశ్చార్జి సమ్మరీ తయారుచేసేలోపు గగన శ్రీ పరిస్థితి విషమించి అపస్మారక స్థితికి వెళ్లింది. దీంతో వైద్యులు ఆమెను మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లాలని కుటుంబసభ్యులకు సూచించారు. మధ్యాహ్నం 1 గంట సమయంలో బాధితురాలిని ప్రైవేట్ అంబులెన్స్ లో తిరుపతికి తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలో భాకరాపేట వద్ద మృతి చెందింది. కుటుంబసభ్యులు మృతదేహాన్ని తిరిగి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చారు. వారంరోజుల పాటు ఆరోగ్యంగా ఉన్న గగనశ్రీ కుట్టుతీసిన వెంటనే ఎందుకు అనారోగ్యానికి గురికావడం డాక్టర్ల నిరక్ష్యమే అని కుటుంబ సభ్యులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న మాలమహానాడు జాతీయనాయకులు యమలా సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షులు గుండా మనోహర్ తదితరులు జిల్లా ఆస్పత్రికి చేరుకుని బాధితులకు మద్దతుగా ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. గగనశ్రీ మృతికి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని ఆస్పత్రి సిబ్బంది మార్చురీ గదికి తరలించారు. టూటౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే ఈ విషయమై జిల్లా ఆస్పత్రి వైద్యులు స్పందిస్తూ గగన శ్రీకి కుట్లు విప్పే సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో పరిస్థితి విషమించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రెఫర్ చేశామన్నారు.







## కనులు విందుగా శ్రీ రంగనాథుని తెప్పోత్సవం

**పులివెందుల జనవరి 1, ప్రభాత వార్త :**

పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని గురువారం శ్రీ రంగనాథుని తెప్పోత్సవం కనుల విందుగా జరిగింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని ఆలయ పండితులు కృష్ణ రాజేష్ శర్మ ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయ దారులు మేడ దినేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నూతనంగా నిర్మించిన పుష్కరిణిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి తెప్పోత్సవం శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను దివ్యాభరణాలు, రకరకాల పుష్పాలతో ముస్తాబు చేశారు. వేద పండితుల మంత్రోచ్చాటనలు, భక్తుల జయజయధ్వానాలు, మేళతాళాల మధ్య దేవస్థానం నుండి స్వామి వారి జల విహార ప్రదేశం వరకు ఉత్సవంగా తీసుకువచ్చి అనంతరం మామిడి తోరణా లు, పూలతోరణాలు, ప్రధాన అర్చకుల కృష్ణ రాజేష్ శర్మ పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామిని మేళతాళాల మధ్య తెప్పలో జల విహారం చేయించారు. స్వామివారి జలవిహారాన్ని పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి దగ్గరుండి వీక్షించారు. తెప్పోత్సవాన్ని భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణ చేస్తూ వీక్షించారు.





## ఘనంగా నూతన సంవత్సర సంబరాలు



పులివెందుల, జనవరి 1 , ప్రభాత వార్త :
2026 నూతన సంవత్సర వేడుకలు పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు వెలువెత్తాయి. గురువారం పులివెందులలోని శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసం వద్ద ప్రజలు, ప్రజాప్ర తినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కోలాహలంగా మారింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయ దానికి ఉదయం నుంచే వివిధ వర్గాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల, విభాగాల అధికారులు ఎమ్మెల్సీనీ మర్యాదపూర్వకంగా కలసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



యర్రగుంట్ల జనవరి 1, ప్రభాతవార్త
ఏపీ పవర్ జనరేషన్ ఎంప్లాయ్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నందు సీఈ జి.వాసుదేవరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ ప్లాంట్ అభివృద్ధికి అందరు పాటుపడాలని కార్మికులను కోరారు అనంతరం కార్మికులకు నూతన సంత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు రామకృష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి, మహేశ్వర రెడ్డి, జనార్ధనరెడ్డి. తిరుపతి రెడ్డి, చెన్నకేశవ, ఎల్లయ్య, రమణ, మధు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎంపీకి శుభాకాంక్షలు



పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త:
మాజీ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం యర్రాతివారిపల్లె అయ్యప్పస్వామి ఆలయంలో మాజీ మంత్రిని కలసి పుష్ప గుచ్చం. అందజేశారు. అలాగే రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి, ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, హరీష్ రెడ్డి, ఎంపీపీ సతీష్ రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్న శేఖర్ రెడ్డి, సుంకర చక్రధర్, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందాన్ని పెంచే బాదం నూనె ..



బాదం పప్పులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే బాదం నూనెలో కూడా అందానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్'ఇ' మెనోశ్చురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలలు, మాంసకృత్తులు, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు అందాన్ని ఇనుమడింపజేస్తాయి. మరి బాదం నూనె వల్ల కలిగే సౌందర్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

- జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం, ఆలివ్ నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలిపి.. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనచేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.
- స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దన చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికీ తేమనందిస్తాయి.
- కళ్ల కింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెనుకళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మార్పుక కనిపిస్తుంది.
- . చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.
- దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది
- బాదం నూనె సహజసిద్ధమైన సన్‌స్క్రీన్‌లా పనిచేస్తుంది. ఎండ వల్ల కమిలిన చర్మాన్ని సహజ రంగులోకి తీసుకొస్తుంది.
- పొడిబారి గరుకుగా మారిన చర్మానికి, పగిలిన మడమలకు ఈ నూనెను పట్టించి బాగా మర్దన చేస్తే మార్పు కనిపిస్తుంది.



## అలసట లేకుండా పని చేయాలంటే !



ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరికుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి? ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందించేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.



**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్ ..**
సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

- . అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మదుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి.



## నువ్వుల లడ్డు విరగకుండా !

**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించు కోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్లు పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, ల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి.



## తహశీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

పీలేరు జనవరి 1 ప్రభాతవార్త:
నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని పీలేరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా డిటి ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య ,పీలేరు రెవెన్యూ డివిజన్ సర్వేయర్స్ అధ్యక్షుడు రమేష్ బాబు, పీలేరు వీఆర్వోల సంఘం అధ్యక్షుడు హేమంత్ నాయక్ ఆధ్వర్యంలో సర్వేయర్లు,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ శివకుమార్ ను దుశ్యాలువ కప్పి సన్మానించి ఆక్సిజన్ మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి విజయ్ కుమార్ రెడ్డి, మండల సర్వేయర్ రెడ్డి శేఖర, ఏఎస్ఓ రెడ్డప్ప నాయుడు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ రేష్మ, సర్వేయర్లు బాలకృష్ణ, మహేష్, రవి, కిరణ్ కుమార్, అన్నపూర్ణ, అల్ఫియా, దేవి అమృత, వీఆర్వోలు సిద్దు, సుధాకర, రెడ్డి శేఖర, ప్రసాద్ బాబు, సిద్దయ్య, అజయ్, ఇమ్రాన్, కళ్యాణి, కవిత, శ్రీనివాసులు, వెంకటేశ్వర, రమణయ్య టైపిస్ట్ అర్షద్ భాష, సిబ్బంది శిరీష, ఆలీ, బావాజి , విష్ణు వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు రత్నయ్య, రవి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సిబ్బందితో తహసిల్దార్ శివకుమార్

## ఎమ్మెల్యే వరదకు శుభాకాంక్షలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త
నూతన సంవత్సర సందర్భంగా శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డిని కామనూరులోని రాధా నగర్ లో ఆయన స్వగృహం నందు గురువారం పలువురు అధికారులు, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, సీఈవో నిరంజన్ రెడ్డి, తొగట వీర క్షత్రియులు ఉప్పు మల్లికార్జున, పూజల వెంకటస్వామి, సోములవారిపల్లె మాజీ సర్పంచ్ సాంబశివుడు, పి. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## మేయర్ పాకా సురేష్ బాబును కలిసిన రెవెన్యూ అధికారులు

కడప కార్పొరేషన్ జనవరి 1 ప్రభాతవార్త:
మేయర్ పాకా సురేష్ బాబుని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్స్ విశ్వనాథరెడ్డి, కనకరాజు, సల్మాన్, శోభన్ బాబు, శివప్రసాద్, విద్యాసాగర్, శివాజీ రాజు, చెన్నారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కడప నగర వాసులు దశలతో ఉండాలని ఆకాంక్షించారు.



## నూతన సంవత్సర సంబరాలు

రాజుపాళెం, జనవరి 01, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గ్రామ గ్రామాన చిన్న పెద్ద తేడా లేకుండా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎంతో సంబరంగా వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రాజకీయ నాయకులు, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి మిఠాయిలు పంచుకొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పాటు మండలంలోని మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వర్ రెడ్డిలను పలువురు నాయకులు, అభిమానులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ గ్రామాన ప్రజా ప్రతినిధులను, రాజకీయ నాయకులను, ఉన్నతాధికారులను శ్రేయోభిలాషులు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలా గ్రామాలలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

## ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..

కడప కార్పొరేషన్ జనవరి 1 ప్రభాతవార్త:
ఎన్జీవో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జీవో సంఘం జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కార్యదర్శి శ్రీ. పి. నిత్యపూజయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి. తిమ్మారెడ్డి, జిల్లా కోశాధికారి టి. శ్రీనివాసులు, తాలుఖా అధ్యక్షులు కంభం చిన్నయ్య, తాలుఖ కార్యదర్శి. జి. సాంభ శివ రావు గారు, తాలుఖ ట్రెజరర్ ఎమ్. విజయ్ కుమార్జి, జిల్లా, తాలుఖ కార్యవర్గం పాల్గొన్నారు.



## రాజా ముద్రతో కూడిన కొత్త పట్టా పాస్ బుక్కులు పంపిణీ

ఎర్రగుంట్ల జనవరి 1, ప్రభాతవార్త :
రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో రైతుల నుండి పాత పట్టా పాస్ బుక్కులు స్వీకరించి వాటి స్థానంలో రాజముద్రతో కూడిన కొత్త పాసుబుక్కులను రైతులకు పంపిణీ చేయనున్నట్లు ఎర్రగుంట్ల తహసిల్దార్ శోభన్ బాబు తెలియజేశారు ఈ రోజు తన కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామం అన్ని గ్రామ పంచాయతీలలో రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు కొత్త పట్టా పాసుబుక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు జనవరి 2న తేదీన పెదనపాడు వై కోడూరు ,3న తేదీన చిలమకూరు సుంకేసుల 5వ తేదీన నిడుజీవ్వి, 6నతేదీన వలసపల్లె కలమల్ల 7 తేదీన చిన్నదన్నూరు గోపులాపురం 8వ తేదీన ఇల్లూరు మాలపాడు 9వ తేదీన హనుమను గుత్తి, కేజీవీ పల్లె గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు రైతులు ఈ గ్రామ సభలో పాల్గొని రాజముద్రలతో కూడిన కొత్త పాసుబుక్కులను తీసుకోవాలని ఆయన సూచించారు

## నేడు గుడిపాడులో పాస్ పుస్తకాల పంపిణీ

దువ్వూరు, జనవరి 01, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం తరపున పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. గుడిపాడు గ్రామంలో రీ సర్వే పూర్తి అయినందున రైతులకు సంబంధించిన 1076 పాస్ పుస్తకాలను 2వ తేది, 3వ తేదీలలో రెండు రోజుల పాటు గ్రామ సచివాలయం నందు పంపిణీ చేస్తామన్నారు. రైతులు తమ వద్ద ఉన్న పాత పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకుని వచ్చి రాజముద్ర వేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ గ్రామ సభల్లో రైతులందరూ పాల్గొనాలని పేర్కొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దువ్వూరు, జనవరి 01, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 2026 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు దేవాలయాలు, ప్రార్థన మందిరాలలో పూజలు నిర్వహించారు. అలాగే చర్చిల వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ధనుంజయుడు ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు. అలాగే నాయకుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి ఎక్కువగా కనిపించింది.

## టిడిపి సీనియర్ నేతకు సత్కారం

సిద్ధవటం జనవరి 1 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్ కు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండలంలోని భాకరాపేట గ్రామం తన నివాసంలో గురువారం టిడిపి సీనియర్ నేత రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ రాజంపేట ను కడప జిల్లాలో విలీనంపై కడప జిల్లా టిడిపి పార్టీ సీనియర్ నేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపామని కూటమి పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేటట్లు చూస్తామని ఆయన హామీ ఇచ్చారని కూటమి పార్టీలో ఐక్యతగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో విజయం కోసం కష్టపడాలని సూచించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు మన ఊరి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రవికుమార్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు హరి, రామకృష్ణ, తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.




### పాసుబుక్కు పోయినది

కొప్పోలి రవిప్రసన్న తండ్రి కొప్పోలి కదరయ్య ఇంటి నెంబర్: 1/47ఎ దుగనపల్లె (గ్రామం) చెన్నూరు (మం) వైఎస్ఆర్ కడప (జిల్లా) ఏ.పీ., దుగనపల్లె నుండి కడపకు ఆటోలో నేను మా అమ్మ ప్రయాణిస్తుండగా పాస్ బుక్ పోయినది దొరికిన వారు పై అడ్రస్‌కు తెలియజేయ గలరు.

### CHANGE OF NAME

I, SHAIK NASIRA KISHWORI, C/o. Shaik Mohammed Ali, previously called Shaik Nasir Kishore, C/o. Shaik Mohammed Ali, resident of D.No.16/374-26-2, Ghose Nagar, D.C.Road, Kadapa, YSR Dist-516001, have changed my name as SHAIK NASIRA KISHWORI (New Name) C/o. Shaik Mohammed Ali.


## సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్



మిలిటరీలో చేరాలనుకోవడమే ఓ సాహసమనుకుంటే.. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌లో విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను ఫణంగా పెట్టడమే! ఏ కాలమైనా-50 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచు దుప్పటి కప్పుకొన్న కొండలు, ప్రమాదకరంగా విరిగిపడే కొండ చరియలు, శత్రుమూకలు ఎప్పుడు.. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితులు.. చేస్తే ఇలాంటి చోటే ఉద్యోగం చేయాలనుకుంది కెప్టెన్ సుప్రీత సిటీ. దేశ సేవకే తన జీవితాన్ని అంకితమివ్వాలని మూడేళ్ల క్రితం ఇండియన్ ఆర్మీలో చేరిన ఆమె. ఇటీవలే తన కలను నెరవేర్చుకుంది. ఆర్మీ ఎయిరడ్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న చరిత్ర సృష్టించింది.

సుప్రీతది మైసూరు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. అక్కడి జెఎస్ఎస్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆమెకు దేశభక్తి ఎక్కువ. దీనికి తోడు ఆమె కుటుంబంలో చాలామంది ప్రభుత్వోద్యోగాల్లో స్థిరపడిన వారే! ఇదే తనను దేశసేవ వైపు వచ్చేలా ప్రేరేపించిందంటోందామె.

**ఎన్‌సిసిలో చేరి...** నాది ప్రభుత్వోద్యోగ నేపథ్యం ఉన్న కుటుంబం. నాన్న తిరుమలేశ్. సబ్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ నిర్మల గృహిణి. మా తాతముత్తాతలూ ప్రజా సేవ చేసిన వారే. ఇలా వీళ్లను చూస్తూ పెరిగిన నేనూ.. పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలనుకున్నా. పైగా నాకు చిన్నతనం నుంచి దేశ సేవ చేయడమంటే ఇష్టం. ఈ మక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడే ఎన్‌సిసిలో చేరాను. ఎన్‌సిసి ఎయిర్ వింగ్-సి' సర్టిఫికెట్ కూడా పొందాను. ఎన్‌సిసి క్యాడెట్‌గా పలుమార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్ణాటక-గోవా' దళానికి నాయకత్వం వహించా. 2016లో ఆలిండియా వాయు సైనిక్ క్యాంపునకూ ప్రాతినిథ్యం వహించా..' అంటోన్న సుప్రీతకు ఆటలన్నా భలే ఇష్టమట! ఈ క్రమంలోనే స్కూల్లో ఉన్నప్పుడే పలు క్రీడల్లో పాల్గొని సతా చాటిందామె.



**కఠోర శిక్షణతో రాటుదేలి..!** దేశ సేవ చేయాలన్న మక్కువతో 2021లో ఇండియన్ ఆర్మీలో చేరిన సుప్రీత.. లెఫ్టినెంట్‌గా తొలి బాధ్యతలందుకుంది. అయితే అంతకంటే ముందు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠోర శిక్షణ తీసుకుందామె. రక్షణ రంగంలోకి వచ్చాకా ఆమె దృష్టంతా సియాచిన్ యుద్ధక్షేత్రం పైనే ఉండేది. అందుకే ఎప్పటికైనా ఇక్కడ విధులు నిర్వర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్న సుప్రీత.. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకునేలా తన శిక్షణను కొనసాగించింది. ఇలా ఆమె ధైర్యసాహసాలు, సంకల్పానికి తగినట్లే అనంత్‌నాగ్, జబల్‌పూర్, లేహ్.. వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో శిక్షణ నిమిత్తం ఆమెను పంపించారు. ఆర్మీ అధికారులు, ఓ వైపు వాళ్ల అంచనాల్ని నిజం చేస్తూనే.. మరోవైపు విధుల్లో తెగువను ప్రదర్శించేదామె. ఇదే ఆమెను సియాచిన్ యుద్ధక్షేత్రంలో ఆఫీసర్ నియమించేలా చేసింది. తద్వారా 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది సుప్రీత. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రంగా పిలిచే ఈ ప్రదేశంలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. వీటికి తోడు శత్రు దాడులూ ఎక్కువే! ఇలాంటి ప్రదేశంలో పనిచేసినప్పుడే మన సత్తా ఏంటో తెలుస్తుందంటోందీ డేరింగ్ ఆఫీసర్. ఇక గతంలో ఆర్మీలోని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' దళానికి చెందిన కెప్టెన్ శివ ఛౌహాన్.. ఆ దళం నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం అందుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా నిలిచింది.



**తొలి జంటగా ఘనత...** సుప్రీత భర్త జెర్రీ జ్లెయిజ్ ఇండియన్ ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కర్తవ్య పథ్‌లో నిర్వహించిన కవాతులో వేర్వేరు బృందాల్లో సభ్యులుగా ఈ భార్యాభర్తలిద్దరూ పాల్గొన్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి ఆర్మీ కపుల్‌గా నిలిచారు. గతేడాది జూన్‌లో వివాహం చేసుకున్న వీరిద్దరూ గతంలో ఎన్‌సిసికానయడెట్లుగానూ కర్తవ్య పథ్ కవాతులో పాల్గొన్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తోన్న మేము రిపబ్లిక్ పరేడ్‌లో భాగంగా కలిసి సాధన చేశాం.. మేమిద్దరం జీవితంలోనే కాదు.. దేశ సేవలోనూ భాగస్వాములవడం సంతోషంగా ఉంది.. అంటున్నారీ ఆర్మీ కపు.. అప్పట్లో ఈ జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.

# అణచివేతపై ఆత్మగౌరవ గర్జన భీమా కోరేగావ్ దివస్

పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త:
వర్ణాధిపత్యానికి సవాల్ విసిరిన శౌర్య ఘట్టం 28 వేల పీష్వా సైన్యంపై 500 మంది మహర్ సైన్యం సాధించిన విజయమే భీమా కోరేగావ్ దివస్ ను శతాబ్దాల అణచివేతపై అట్టడుగు వర్గాలు సాధించిన ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నేడు పీలేరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహనికి మాలమహానాడు యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి 208వ భీమా కోరేగావ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుత దేశ చరిత్రలో జనవరి 1వ తేదీ కేవలం నూతన సంవత్సర ఆరంభం కాదు శతాబ్దాల అణచివేతపై అట్టడుగు వర్గాలు సాధించిన ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచిన రోజు 1818 జనవరి 1న భీమా నది ఒడ్డున ఉన్న కోరేగావ్ గ్రామంలో జరిగిన యుద్ధం,మనువాద పీష్వా సామాజిక ఆధిపత్యంపై మహర్ వీరులు సాధించిన చారిత్రక విజయం ఈ పోరాటం భారత సామాజిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని పీష్వా సేన పూణేను చుట్టుముట్టిన సమయంలో బ్రిటీష్ సేనలు తీవ్రమైన సైనిక కొరతను ఎదుర్కొన్నాయి. ఆ తరుణంలో పీష్వాల అణచివేతకు గురైన మహర్ యోధుల సేన ముందుకు కదలి ఈ యుద్ధం రాజ్య రక్షణ కోసం కాదని సామాజిక ఆధిపత్య పరిరక్షణ కోసమేనని స్పష్టం చేశాయి. అనంతరం ప్రతి ఏటా జనవరి 1న విజయ స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించే సంప్రదాయాన్ని బాబాసాహెబ్ ప్రారంభించారు శౌర్య దినోత్సవం నేటి తరానికి సందేశం భీమా కోరేగావ్ యుద్ధం రాజ్యాల మధ్య జరిగిన పోరాటం కాదు అది మానవ గౌరవం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం సాగిన మహత్తర యుద్ధం జనవరి 1ను శౌర్య దినోత్సవంగా జరుపుకుంటూ ఈ వీరుల త్యాగాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుడుం పాలేటి, మండల కార్యదర్శి జెట్టి రాజశేఖర్, సహాయ కార్యదర్శి గొడుగుచింత రాజేంద్ర బాబు, కార్యవర్గ సభ్యులు తుమ్మల కుశల కుమార్, తదితరులు పాల్గొన్నారు.


శౌర్య దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎంపి, మాజీ మంత్రిని కలిసిన నాయకులు

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సరం సందర్భంగా రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలను నియోజకవర్గ వైసిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు సిపి. సుబ్బారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలపతి, యువనాయకులు దండు శేఖర్‌రెడ్డిలు వారిని కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు మున్సిపల్ ఛైరపర్సన్ మనూజారెడ్డి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు వారిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. తంబళ్ళపల్లె నియోజకవర్గానికి చెందిన పలువురు వైకాపా నాయకులు వారిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## నెరవేరిన ఎన్నోఏళ్ళ కల

### కదిరిరోడ్డులో ముమ్మరంగా డ్రైనేజి నిర్మాణ పనులు


పనులు జరుగుతున్న దృశ్యం

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :
మదనపల్లె-నీరుగట్టువారిపల్లె కదిరిరోడ్డు మార్గమధ్యంలోని టిప్పుసుల్తాన్ కాంప్లెక్స్ వద్ద పెద్దఎత్తున డ్రైనేజి నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయి. ఈ మార్గంలో డ్రేనేజీ కాలువ నిర్మాణం కోసం ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత వాసులు ఎదురుచూస్తూ ఉండేవారు. మురుగునీటితో ఈ ప్రాంత వాసులు ఎంతో ఇబ్బందిపడుతుండేవారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చొరవతో రూ. 1.18 కోట్లుతో పెద్ద డ్రైనేజి కాలువ పనులు జరుగుతున్నాయి. ఈ కాలువ పనులు పూర్తి అయితే రెడ్డీస్‌కాలనీ ఎక్సటెన్షన్, నీరుగట్టువారిపల్లె నుంచి వచ్చే మురుగునీరంతా ఈ కాలువ ద్వారా కురవంకలోకి వెలుతుంది. దీంతో ఈ ప్రాంత ప్రజలకు మురుగునీటితో ఇబ్బంది లేకుండా ఉంటుంది. దీంతో పాటు నీరుగట్టువారిపల్లె మాయాబజార్ రోడ్డు క్రాస్ నుంచి పాతపల్లె క్రాస్‌రోడ్డు వరకు కూడా డ్రైనేజి పనులకు గానూ రూ.1.18కోట్లు మంజూరు చేశారు. కోమిటివానిచెరువు కట్టవద్ద కూడా రూ.1.35కోట్లుతో డ్రైనేజి కాలువ పనులు చురుకుగా జరుగుతున్నాయి. కాంట్రాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు డ్రైనేజి కాలువ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మున్సిపల్ కమీషనర్ ప్రమీల, డిఈ శ్రావణి పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి.

## ఎమ్మెల్యే స్వగృహంలో వేడుకలు

గుర్రంకొండ, జనవరి 1, ప్రభాతవార్త

కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, కార్యకర్తలు.

గుర్రంకొండ మండల తెలుగుదేశంపార్టీ నాయకులు ఎమ్మెల్యే స్వగృహంలోని కలికిరిలో భారీ కేక్‌తో ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డితో కేక్ కట్ చేయించి గురువారం సంబరాలు జరుపుకొన్నారు. గుర్రంకొండ నుండీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోవడంతో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలలో సింగిల్‌విండ్ అధ్యక్షులు ఎమ్‌ఎల్‌ఎన్ మూర్తిరావు, మండల టిడిపి అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, క్లష్టర్ ఇన్‌ఛార్జ్ యస్. మురళీకృష్ణ, రంజిత్, మాజీ సర్పంచ్ యస్. రెడ్డెప్పరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తరిగొండ ఏజాజ్‌అహ్మద్, డైరెక్టర్‌లు యన్. బయారెడ్డి, పి. శ్రీనివాసులు, బి. నాగరాజనాయక్, బాబ్‌జాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం



మదనపల్లి క్రైమ్ జనవరి 1 ప్రభాతవార్త.
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వెల్ విషెర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయిందని నిర్వాహకులు తెలిపారు. గురువారం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 65 మంది రక్తదానం చేశారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న అజ్ఞాన శిబిరాన్ని కంటే ఈ ఏడాది ఎక్కువ మంది యువకులు తగ్గదానం చేయడం విశేషం. విజయ్ భాస్కర్, హేమంత్, భాను ప్రకాష్, రామకృష్ణ, హరిబాబు, అస్రర్ ఇలా కొంతమంది వారి మిత్రులని ప్రేరేపించి రక్తదానం చేయించడంతో చాలా విజయవంతమైందని వెల్ విషెర్స్ వ్యవస్థాపకులు గిరీష్ తెలిపారు. రక్తదానం చేసిన సభ్యులను అభినందించారు. ప్రత్యేక ధన్యవాదాలు. కార్యక్రమంలో వంశీ, రెడ్డి శేషు, భాను, లక్ష్మీ పతి, అరుణ్, రక్తనీతి కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

మైదుకూరు, జనవరి 01, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ రిసర్వే ప్రాజెక్టులో భాగంగా మొదటి విడతలో ఆదిరెడ్డిపల్లి సోమయాజుల పల్లె రెవెన్యూ గ్రామంలోని భూములను రి సర్వే చేయడం జరిగింది ఈ గ్రామాలలో గత ప్రభుత్వంలో మంజూరు చేసిన భూ హక్కు పత్రాల స్థానంలో ప్రస్తుత ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేయడం జరిగింది. పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయుటకు ప్రభుత్వం 02 వ తేదీ నుండి 9వ తేదీ లోపు పాసు పుస్తకాలను పంపిణీ చేయగలరని ఆదేశించారు. మైదుకూరు మండల తహసీల్దారు ఆదేశాల మేరకు సోమయాజుల పల్లె గ్రామ సచివాలయంలో 2 న మరియు ఆదిరెడ్డి పల్లె గ్రామ సచివాలయంలో 31 న గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన తేదీలలో ఆయా గ్రామ సచివాలయంలో వ్యవసాయ భూములు కలిగిన పట్టాదారు యజమానులు హాజరై గత ప్రభుత్వము లో మంజూరు చేసిన భూహక్కు పత్రాలు సమర్పించి వాటి స్థానంలో నూతనంగా మంజూరు అయిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులు ఈకేవైసీ చేసి పొందగలరని రెవిన్యూ అధికారులు తెలిపారు. ఫోర్త్ ఫేస్ రీ సర్వేలో భాగంగా తిప్పిరెడ్డిపల్లె, మరియు మిట్టమానపల్లె, రెవెన్యూ గ్రామాలకు 2 నుండి సర్వే చేయనున్నారు. గ్రామాలలో భూములు కలిగిన ప్రతి రైతు కూడా తమ భూముల వద్దకు వెళ్లి అనుభవం మేరకు తగిన పత్రాలతో హాజరై అధికారులకు సహకరించాలని తెలిపారు.

## శ్రీనాథరెడ్డికి ఘన సన్మానం

పీలేరు జనవరి 01 ప్రభాతవార్త:

స్థానిక ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నేత కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి కి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘం సభ్యులు గురువారం నూతన సంవత్సరం సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలపడానికి నుండి వారి స్వగృహం దగ్గరకు క్యూ కట్టారు. అంతేకాకుండా కోటపల్లి, కావలి పల్లి, ఎల్లమందక్రాస్ చెందిన కూటమి శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పలకరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు ఆర్టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ సంఘంలో ఏ సమస్య వచ్చినా ఎదురెడ్డి ఎదుర్కొంటానని కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, సంఘం బలోపేతమే తమ లక్ష్యంగా కార్మికులు అందరికి అండగా ఉండి సంఘాన్ని కాపాడుకునే బాధ్యత తమపై ఉందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సంఘం నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తికి శుభాకాంక్షలు

పీలేరు జనవరి 1 ప్రభాతవార్త;

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తికి స్థానిక మార్కెట్ కార్యాలయంలో పీలేరు పట్టణం బండ్ల వంక యూత్, ఏఎంసీ డైరెక్టర్లు దుశ్యాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏఎంసి డైరెక్టర్ కలప రవి,టిడిపి కార్యకర్తలు యువ నాయకులు, ఖాదర్, ఆర్ఎస్ మహేష్ (చిన్న), సురేష్ నాయక్, బాబ్జాన్, మల్లి, సందీప్, జనసేన నరేష్, నరేష్, హరి, బాబి, నాగేంద్ర, సాయి నాయక్,రెడ్డి హరీష్, అబ్బాస్, అంజి, షఫీ, వెంకీ,తదితర బండ్ల వంక నాయకులు పాల్గొనడం జరిగింది.

## అధ్వాన్నంగా డ్రైనేజి, రోడ్ల పరిస్థితి

బద్వేల్ అర్బన్ జనవరి. 1. ప్రభాతవార్త.
బద్వేల్ పట్టణంలో 32వ వార్డులోని బీసీ కాలనీలో రోడ్ల పరిస్థితి డ్రైనేజీ కాలవలు లేక ఎంతగానో అధ్వానంగా ఉంది ఇవాల్టి రోజున భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యదర్శి తిరుపతి ఆధ్వర్యంలో అధ్యక్షులు ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ నేతృత్వంలో చాయ్ పై చర్చ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్. తుడిమెల్ల వీరలక్ష్మి. కటారు కిరణ్ కుమారి. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల కుప్పల నరసింహులు. ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస్. రేనాటి రామయ్య. సుబ్బరాయుడు. కార్యదర్శి స్వర్ణలత. బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఇక్కడ రోడ్డు సమస్యలపై కూటమి ప్రభుత్వ నాయకులతో సంబంధిత అధికారులతో మాట్లాడతాను అని పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్. హామీ ఇచ్చారు.

## చమ్మర్తిని ఘనంగా సత్కరించిన కుప్పాల

సిద్దవటం జనవరి 1 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును గురువారం రాజంపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని పాలకొండ రాయుని పల్లె తన నివాసంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో కూటమి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన సంవత్సర వేడుకల్లో ఆయనకు ఘనంగా సత్కరించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమినేతల పాల్గొన్నారు.

## అతికారి కృష్ణకు సన్మానం

సిద్ధవటం జనవరి 1 ప్రభాతవార్త

సిద్ధవటం ఆకులవీధి తన నివాసంలో గురువారం రాత్రి రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణకు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయ కర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న కూటమి నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.

## 25 వసంతాల వేడుకలు

మైదుకూరు, జనవరి 01, ప్రభాతవార్త:
మహిళా సేవ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ సీఈవో నానుబాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో 25 వసంతాల వేడుకలు వైభవంగా జరిగాయి.కడప జిల్లా మైదుకూరు పట్టణ కడప రోడ్డు లోని మహిళా సేవ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ వారి కార్యాలయంలో సిఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సంఘం ఏర్పడి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రంలో జిల్లాలో ఎన్నో పరపతి సంఘాలు కనుమరుగు అయినా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని సంఘ సభ్యులు,ఉద్యోగుల, కమిటీ సభ్యుల సహకారంతో ఈ సంఘాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వచ్చామన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అందరి సహాయ సహకారాలతో ఇంకా సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘ కమిటీ సభ్యులు ఉద్యోగులు సావిత్రి, దేవి, వెంకటేష్, పుల్లయ్య, రాజు,విజయ లతా పాల్గొన్నారు.

## పాత పెన్షన్ జీవో సాధించేవరకు పోరాటం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త
ఒంటేరు ఉపాధ్యాయ సేవా కేంద్రం వద్ద ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం మనకు పాత పెన్షన్ తీసుకువచ్చే సంవత్సరం అని ఇది చాలా ప్రత్యేకమైనదని, త్వరలోనే పాత పెన్షన్ తీసుకోబోతున్న 2003 డిఎస్సి ఉపాధ్యాయులను అభినందించారు. ఇక మనకు పాత పెన్షన్ త్వరగా పొందే విషయంలో తర్వాతి కార్యచరణను ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు వివరించారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ జీవో వచ్చేంతవరకు మరియు పిఎఫ్ అకౌంట్ ఓపెన్ చేసేంతవరకు చేయవలసిన కార్యాచరణ అంతా సిద్ధంగా ఉందని, త్వరలోనే మీరంతా పాత పెన్షన్ తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2003 డిఎస్సి ఉపాధ్యాయులు ఒంటేరు ఆధ్వర్యంలో తిరిగి పాత పెన్షన్ సాధించడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో 2003 డిఎస్సి ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.



## వైసీపీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

రైల్వేకోడూరు జనవరి 1 ప్రభాతవార్త

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు భారీగా కార్యాలయానికి వచ్చి మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులను వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి లను ఘనంగా సన్మానించారు.

## టిడిపి కార్యాలయంలో వేడుకలు

ఒంటిమిట్ట జనవరి 01 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల స్థాయి పార్టీ నాయకులు గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం అయింది. ఈ సంబరాలకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు ఆహ్వానితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఒంటిమిట్టకు రావడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలతో కార్యాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యానికి ముందస్తు నివారణా చర్యలు

కేవీ పల్లె, జనవరి 1 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

మంచి ఆరోగ్యం కోసం ముందస్తు నివారణా చర్యలు తీసుకోవడం చాలా అవసరమని పీలేరు మండలంలోని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. గురువారం పీలేరు మండలం, ముదుపులవేముల సచివాలయ పరిధిలోని విద్యానగర్ లో ఖివ్యాధుల నియంత్రణ ప్రజల మద్దతు" అనే అంశంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వ్యాధుల నియంత్రణకు ప్రజలు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తినే తిండి, త్రాగే నీరు, సూచించిన సమయాల్లో చేతుల శుభ్రత పాటించడం వల్ల టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, కడుపునొప్పి, జిగట విరేచనాలు, మొదలగు ఆరోగ్య సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని, డాక్టర్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్.ఇ.ఓ కొండయ్య, వైద్య సిబ్బంది శ్రీనివాసులు, వసుందర, రెడ్డెప్ప, నాగముత్యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం

తంబళ్లపల్లె జనవరి 1 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలంలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినట్లు మా దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని ఉక్కు పాదం మోపుతామని ఎస్సై టి అనిల్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం వరస తోపు పంచాయతీ ఏటిగడ్డ పల్లెలో ప్రజలతో మమేకమై వారికి తగు సూచనలు, సలహాలు చేశారు. ఎక్కడైనా జూదం, కోడి పందాలు, గంజాయి, బెల్ట్ షాపుల నిర్వహణ, బహిరంగ మద్యం సేవించడం, విద్యార్థినులు,మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, అతివేగం, మద్యం సేవించి డ్రైవ్ చేయడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు. ప్రజలు సైతం సహకరించి ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన పోలీసుల దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి మీ ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘనాయకులపై రౌడీషీట్‌ను ఎత్తివేయాలి

కలసపాడు, జనవరి 1 ప్రభాతవార్త:
ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, విద్యార్థుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) నాయకులపై పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు, పూర్వపు ఏఐఎస్ఎఫ్ నాయకుడు పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచితంగా బైజూస్ పేరుతో వేలకోట్లను ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, ఆందోళన చేసిన విశాఖకు చెందిన ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘనాయకులు అచ్యుతరావు,సాయిబాబు, నాగరాజు, ఎల్లయ్యలపై అప్పటి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో ఆ కేసులను ఆధారంగా చేసుకుని రౌడీషీట్ పెట్టడం సరికాదన్నారు. ఈ రౌడీషీట్ కారణంగా విద్యార్థులైన వారి భవిష్యత్తు నడి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు చేసే నిరసనలపై ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి పై విద్యార్థులపై పెట్టిన రౌడీషీటును వెంటనే ఎత్తివేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పోరుమామిళ్ల రూరల్, జనవరి 1 ప్రభాతవార్త:
పోరుమామిళ్ల పట్టణంలో ని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం లోని ప్రజలు,నాయకులు, కార్యకర్తలు భారీ గా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అభిమానం తో వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో తులసిరెడ్డి

వేంపల్లి: జనవరి 01 (ప్రభాత వార్త)

గురువారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ నాయకులు వేంపల్లి కు వచ్చి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డీ తులసి రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యేక పూజల్లో మాజీ ఇంఛార్జీ సర్పంచ్

వేంపల్లె :జనవరి 01(ప్రభాత వార్త)

శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామికి వేంపల్లె మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం దేవస్థానంలో అర్చకులు స్వాగతం పలికి శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు రుద్ర భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు



వేంపల్లె: జనవరి 01 (ప్రభాతవార్త)
పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. గురువారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామికి ఆలయ అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి దర్శనానికి పోటెత్తారు. దర్శనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 1న స్వామి వారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరారు.

## భక్తి శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవం

వేంపల్లె :జనవరి 01(ప్రభాత వార్త)
స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారం ధనుర్మాసం సందర్భంగా అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మూల విరాట్ అమ్మవారిని గజమాలలతో అలంకరించి, ఉత్సవ విగ్రహ అమ్మవారికీ వివిధ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు లలితా సహస్ర నామావలి, అష్టోత్రాలు పఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాయచోటి అభివృద్ధికి ముఖ్యమంత్రి భరోసా

సంబేపల్లి జనవరి 1 ప్రభాతవార్త

రాయచోటి అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని రాష్ట్ర పాల ఏకిరి ఛైర్మన్ నాగేశ్వర్ నాయుడు తెలిపారు గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంబేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జిల్లా కేంద్రాన్ని మార్పు చేయాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికే నియోజక గంలో రూ 70 కోట్లతో సిమెంట్ రహదారులను నిర్మించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నీళ్ల ఇచ్చే పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు రవీందర్ నాయుడు మాజీ సర్పంచులు నారా ప్రభాకర్ నాయుడు గోపాల్ బిజెపి మండల కన్వీనర్ రేవన్న శివప్రసాద్ సంబేపల్లి గ్రామ అధ్యక్షులు మట్లి వేణుగోపాల్ నాయుడు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపూస్ దైనందిని, డైరీ ఆవిష్కరణ



గాలివీడు జనవరి 1, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపూస్) ఆధ్వర్యంలో రూపొందించిన దైనందిని, డైరీని గాలివీడు మండల విద్యాశాఖాధికారులు పిల్లి నాగరాజు, శ్రీనివాసులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధితో పాటు దైనందిన విధుల నిర్వహణకు ఇలాంటి దైనందినులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అపూస్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల రోజువారీ కార్యకలాపాల నిర్వహణను సులభతరం చేసే విధంగా ఈ డైరీ రూపొందించబడిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులకు ఉపయోగపడే కార్యక్రమాలను అపూస్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అపూస్ గాలివీడు మండల అధ్యక్షుడు ఎం. రెడ్డయ్య రాజు,మండల ప్రధాన కార్యదర్శి బుక్కపట్నం రవీంద్రబాబు,అపూస్ జిల్లా కార్యదర్శి డి. రామేశ్వర, మండల గౌరవాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,మండల కోశాధికారి కె. రెడ్డయ్య, మండల మహిళా కార్యదర్శి కె. నాగలక్ష్మి, ఉపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, నరేంద్ర నాయక్, గుజ్జల శ్రీనివాసులు, కవిత,ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి రెవెన్యూ గ్రామ సభలు

సంబేపల్లి జనవరి 01 ప్రభాతవార్త
నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు రీ సర్వే జరిగిన గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ గ్రామసభలలో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల వారీగా జనవరి 2వ తేదీ రౌతు కుంట గ్రామ సచివాలయంలోనూ జనవరి 3 తేదీ సంబేపల్లి గ్రామ సచివాలయంలో జనవరి 5వ తేదీ గుట్టపల్లి గ్రామ సచివాలయంలో జనవరి 6 తేదీ నారాయణరెడ్డి పల్లి గ్రామ సచివాలయంలో జనవరి 7వ తేదీ గున్నికుంట్ల గ్రామ సచివాలయంలో జనవరి 8వ తేదీ గురిగింజ కుంట గ్రామ సచివాలయాలలో ఉదయం 10:30 నుండి01 వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఆయా గ్రామాలలో పాసుపుస్తకాలు మంజూరు చేస్తారన్నారు. ప్రతి రైతు తమకు కేటాయించిన రోజున గ్రామసభకు వెళ్లి తమ పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకోవాలన్నారు.

# మదనపల్లి నుంచి పరిపాలన ప్రారంభించిన జిల్లా ఎస్పీ, డీఈవో





**మదనపల్లె క్రైమ్, జనవరి 1 ప్రభాతవార్త.**

అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ రాయచోటి నుంచి మదనపల్లి కు మార్పు చేయడంతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబల్లి, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనురాధ, ఆరోగ్య శాఖ జిల్లా అధికారి లక్ష్మీనరసయ్యలు మదనపల్లి నుంచి పరిపాలన ప్రారంభించారు. గురువారం ఉదయం జిల్లా ఎస్పీ ప్రస్తుత డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భవనాలను బాధ్యతలు స్వీకరించారు. అక్కడే సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ అనురాధ కూడా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ లక్ష్మీనరసయ్య బీటీ కళాశాల బాయ్స్ హాస్టల్లో ఏర్పాటుచేసిన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లికి మార్చడంతో ఆయా శాఖ అధికారులు మదనపల్లిలో కార్యకలాపల ప్రారంభించడానికి ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో అన్ని శాఖల అధికారులు కూడా మదనపల్లి నుంచి పరిపాలన ప్రారంభించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని పలువురు అభినందించారు. మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర, తన సిఐలు ఎస్పి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యాలయాన్ని రేస్ డిగ్రీ కళాశాలను ఎంపిక చేశారు అయితే ఆ భవనానికి స్వల్ప మరమ్మతులు ఉండడంతో ప్రస్తుతానికి డిఎస్పీ కార్యాలయంలోని ఎస్పీ పరిపాలన ప్రారంభించారు. వారం రోజుల్లోనే రేస్ కళాశాల మనుమతులను పూర్తి చేసి ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు.

### డీఈవోకు పలువురు అభినందనలు

మదనపల్లిలో గురువారం పరిపాలన ప్రారంభించిన డీఈవో సుబ్రహ్మణ్యం పలువురు అధికారులు, యూనియన్ నాయకులు, విద్యా సంస్థల యాజమాన్యాలు అభినందించారు. డీఈఓ ను అభినందించిన వారిలో ఎస్టియు రాష్ట్ర నాయకులు పోకల మధుసూదన్, శివారెడ్డి, రమణప్ప, ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు రఘునాథరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, రామకృష్ణారెడ్డి, అభ్యుదయ ప్రసాద్, చైతన్య శ్రీధర్, గౌతమ్ లక్ష్మీనారాయణ తదితరులు అభినందించారు.

# 1956 ముందే తండ్రి మరణిస్తే కుమార్తెకు ఆస్తిలో వాటా లేదు

**(ఛత్తీస్‌ఘఢ్ అట్ బిలాస్‌పూర్ హైకోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, జనవరి 01 ప్రభాతవార్త:**

మన దేశంలో కుటుంబాల మధ్య ఆస్తిని గురించి వారసత్వపు హక్కుల విషయమై తరచుగా విభేదాలు తలెత్తడం తద్వారా వివాదాలకు దారితీయడం సర్వ సాధారణమైన విషయమే. తల్లిదండ్రుల ఆస్తిలో కుమారులతో పాటు కుమార్తెలకూ సమాన వాటాలపై అనేక సమస్యలు, విభేదాలు, వివాదాలు, గొడవలు, పంచాయితీలు జరుగుతుండటం సర్వ సామాన్యమైన విషయంగా చూస్తూ ఉన్నాము. అయితే ఇలాంటి ఓ కేసుపై ఛత్తీస్‌ఘఢ్ హైకోర్టు ధర్మాసనం ఓ కీలక తీర్పును వెలువరించింది. ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేరకు వివరాలలోకి వెళితే.... హిందూ వారసత్వ చట్టం అనగా హిందూ సక్సెషన్ ఆక్ట్-1956 అమలులోకి రాక ముందు అంటే 1956 సంవత్సరమునకు ముందు తండ్రి మరణిస్తే ఆయన ఆస్తిపై కుమార్తెకూ హక్కు ఉందా? లేదా? అనే ప్రశ్నకు సమాధానం లభిస్తుంది. 1956 హిందూ వారసత్వ చట్టం అమలులోనికి రాక ముందే అనగా 1956 సెప్టెంబరు 9వ తేదీ కంటే మునుపు తండ్రి మరణించి వుంటే ఆ కుమార్తెకు ఆస్తిలో వాటా కోరే హక్కు ఉండదు. పాత మితాక్షర హిందూ చట్టం ప్రకారం ఆస్తి కుమారునికి మాత్రమే చెందుతుంది. కుమారులు లేని విషయంలో మాత్రమే కుమార్తెలు హక్కును పొందేవారు. కేసును పరిశీలిస్తే ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన రాగ్మానియా అనునామె తన తండ్రి సుధిన్ ఆస్తిలో వాటా కొరకు న్యాయ పోరాటం చేయగా ఆమె తండ్రి 1950-51 మధ్య కాలంలో మరణించారని, ఈ కేసు విచారణలో జస్టిస్ నరేంద్ర కుమార్ వ్యాస్ ధర్మాసనం దిగువ కోర్టుల నిర్ణయాన్ని సమర్థిస్తూ వారసత్వం 1956 కు పూర్వమే మొదలైంది కాబట్టి ఆనాటి "మితాక్షర హిందూ ధర్మ శాస్త్రం" ప్రకారమే ఆస్తి పంపకం జరుగుతుందని స్పష్టం చేసింది. ఈ తీర్పు మనకొక ముఖ్యమైన సందేశాన్ని కూడా తెలియజేస్తుంది. హిందూ వారసత్వ చట్టం-2005 సవరణ ప్రకారం కుమార్తెలకు సమాన వాటా (కో పార్సినరీ రైట్) లభించినప్పటికీ ఈ హక్కులు జరిగిపోయిన కాలానికి వర్తించబోవని తేల్చి చెబుతోంది. ఆస్తి విషయంలో తండ్రి మరణించిన తేదీ వారసత్వపు హక్కులను నిర్ణయిస్తుందని ఈ తీర్పు గట్టిగా వక్కాణిస్తూ ఉంది. తండ్రి 2005 తరువాత మరణిస్తే పూర్వీకుల ఆస్తిలోనూ కొడుకులతో సమానంగా కుమార్తెలకు పుట్టుకతోనే హక్కులు లభిస్తాయి అంటూనే 1956 కు ముందు తండ్రి మరణిస్తే కుమార్తెకు ఎట్టి పరిస్థితులలోనూ వాటా రాదని ఛత్తీస్‌ఘఢ్ హైకోర్టు తే.13.10.2025 దీన ఓ కీలక తీర్పును వెలువరించింది. (శీర్షిక ఎస్ఎ నెం.178/2014 రాగ్మానియా ఎదిరి జగ్మెట్, బుదియారో, స్టేట్ ఆఫ్ ఛత్తీస్‌ఘఢ్)

# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వ నాయకులు గురువారం నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపరు. మున్సిపాలిటి పరిదిలోని నాయకులు, కార్యకర్తలు, నిమ్మనపల్లె, రామసముద్రం, రూరల్ మండలంలోని టిడిపి నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ తాజ్‌మస్ర్సూన్, అన్నిశాఖల అధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాక్షించారు. అనంతరం ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి, సబ్‌కలెక్టర్‌లను కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో వేడుకలు



**బద్వేలు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ. చంద్ర మోహన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం వారికి స్వీట్లు, పండ్లు, ఫలహారాలను డివిజనల్ సిబ్బందిచే పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన ఆర్‌డీఓ వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మంచి ఆరోగ్య అలవాట్లు పాటిస్తూ విద్యాభ్యాసంలో ఉత్తమ ప్రతిభ కనబరచి, తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వాకమల నరసింహారెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ షైక్ హైఫా, హాస్టల్ వార్డెన్లు సుభాష్ చంద్ర, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీదేవి తదితర అధికారులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధి





**బ్రహ్మంగారిమఠం జనవరి 01 ప్రభాతవార్త**

భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానకర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నూతన సంవత్సరం దృష్టి లో పెట్టుకొని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే వీర బ్రహ్మేంద్రస్వామివారి దర్శనం కోసం తెలుగు రాష్ట్రలే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు దర్శనానికి పెద్ద ఎత్తున క్యూ లైన్ లో పోటెత్తారు.మఠం యాజమాన్యం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు గా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వచ్చిన భక్తులు సాయంత్రం బ్రహ్మంగారిమఠంకి కిలోమీటర్ దూరంలో ఉన్నటువంటి బ్రహ్మంసాగర్ కు వెళ్లి ఆహ్లాదకరమైన అనుభూతిని పొందారు..

# జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :**



కలెక్టర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

అన్నమయ్య జిల్లా పరిపాలన కేంద్రమైన మదనపల్లెలో గురువారం బాద్యతలు చేపట్టిన జిల్లాకలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు వెల్లువులా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఆయనతో పాటు వివిద రాజకీయ పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పి, సబ్‌కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్యజిల్లా పరిపాలన కేంద్రమైన మదనపల్లెలో నూతన సంవత్సర సందర్బంగా జిల్లా అధికారులు హడావుడి ఎక్కువగా కనిపించింది. అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలవడం జరిగింది.

# కళ్యాణ మండప అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రొద్దుటూరు జనవరి 01, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి తోట వీర క్షత్రియ కళ్యాణ మండపం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పాలకవర్గం అంతా కట్టుబడి ఉంటామని కళ్యాణ మండప నూతన అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక వసంతపేటలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఆయన అధ్యక్షునిగా, 9 మంది కార్యవర్గ సభ్యులు, 40 మంది సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం ఎన్నికల్లో తనపై ఎంతో నమ్మకం ఉంచి అఖండ విజయాన్ని అందించిన కళ్యాణ మండప సభ్యులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు కుల బాంధవులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధికి కృషి చేస్తానని, దాతల పేర్లతో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అలాగే మినీ కళ్యాణ మండపం ఏర్పాటుతో పాటు, మెడికల్ క్యాంప్, కళ్యాణమండపం తరపున సభ్యులకు జీవితా భీమాను చేస్తామన్నారు. ముందుగా శకళ్యాణ మండపం అధ్యక్షునితో పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు బండారు రఘురామయ్యలతో డాక్టర్ కల్లె పెద్ద వెంకట రంగయ్య, పట్నం గొవిందప్పలు ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకవర్గ సభ్యులుగా మోతుకూరి వెంకట రమణ, చిన్నకోట్ల నాగ భూషణం, పల్లా వెంకట సుబ్బయ్య, గంజికుట ఆంజనేయులు, ఉమ్మడిశెట్టి చౌడయ్య, చౌడం ప్రసాద్, కుండా నాగరాజు, వీరితో పాటు 40 మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వాకారం చేశారు. బండారు సూర్య నారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు రఘురామయ్యలతో నూతన కమిటీని పలువురు శాలువ కప్పి పూలమాల వేసి అభినందించారు.

# న్యూ ఇయర్ వేడుకల సంబరాలు



**తంబళ్లపల్లె జనవరి 1 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండల కేంద్రం న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా వేలాది మంది పర్యాటకులతో పర్యాటక కేంద్రాలు జనాలతో కిటకిటలాడాయి. న్యూ ఇయర్ సందర్భంగా మల్లయ్య కొండ మహా శివుని దర్శనానికి వేలాదిగా భక్తులు తరలి వెళ్లి మహా శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా జిల్లాలోని తలమానికంగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్టు కు పర్యాటకుల పోటెత్తారు. ప్రాజెక్టులో అరాకొరా సౌకర్యాలతో ఎంతో సంతోషంగా వచ్చిన పర్యాటకులు నిరాశ చెందారు. ప్రాజెక్టు కింద గల పార్కులు, గెస్ట్ హౌస్ లు, నిధుల లేమితో మరమ్మతులు చేయకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా కోసువారిపల్లి శ్రీ లక్ష్మీప్రసన్న వెంకటేశ్వర ఆలయం, కుక్క రాజు పల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, తంబళ్లపల్లె శ్రీ కోదండ రామాలయం, శివాలయం, సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మల్లయ్య కొండకు ఆర్టీసీ వన్ డిపో అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మండలంలో న్యూ ఇయర్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై టి అనిల్ కుమార్ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగడం విశేషం.

# తలసేమియా బాలునికి ఆర్థిక సాయం.



**చిట్వేలి, జనవరి 1, ప్రభాతవార్త:**

పుట్టుకతోనే తల సేమియా (ఎముక మజ్జ) వ్యాధితో బాధపడుతున్న స్థానిక మండల పరిధిలోని ఎం రాచపల్లి గ్రామానికి చెందిన గడ్డం తిరుపాలు రాజు, సరస్వతి ల రెండవ కుమారుడు దినేష్ కు చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ 36 వేల నగదును గురువారం కుటుంబ సభ్యులకు అందించారు. స్థానిక కువైట్ ఎన్నారై ల చేత మరో లక్ష రూపాయలు కుటుంబానికి చేకూర్చినట్లు సిహెచ్‌ఎస్ బాధ్యుడు గాడి ఇంతియాజ్ తెలిపారు. బాలుడి చికిత్సకు సుమారు 40 లక్షలు ఖర్చు అవుతుందని దయగల ధాతలు సహకరించి తమ బిడ్డ ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిహెచ్ సభ్యులు తిరుమల రెడ్డి, పెంచలయ్య, మోహన్ బాబు, శివారెడ్డి, వరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు. సహాయం అందించవలసిన వారు ఫోన్ పే నెంబర్లుకు 868 8274996, 99515 97142. చేయాలని తెలియపరిచారు.

# 2నుంచి పాస్ పుస్తకాల గ్రామసభలు

**దువ్వూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలో జనవరి నెల 2వ తేదీ నుంచి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ సంజీవరెడ్డి తెలిపారు.

# మిట్స్ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతిభ

**కురబలకోట జనవరి 1 ప్రభాతవార్త**



మండలం అంగళ్లకు సమీపాన ఉన్న మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ విద్యార్థులు చెన్నైకి చెందిన జెనోవెక్స్ టెక్నాలజీస్ నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎక్స్. క్యాకాథన్ 2025లో ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన ఇంజనీరింగ్ సిఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న మోహన్ కృష్ణ, వర్ధన్ కుమార్ ,షణ్ముఖ సాయి, మోహితులు మరియు విష్ణువర్ధన్ సిఎస్సి తో కూడిన బృందం తమ వినూత్న ఆలోచనలు సాంకేతిక నైపుణ్యం మరియు సమన్వయ సమన్వయంతో పోటీలో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ బహుమతిగా 10,000 రూపాయలు నగదు అందుకున్నారు. ఈ పోటీలో ప్రత్యేక ప్రతిభను గుర్తింపుగా విష్ణువర్ధన్ కు స్పెషల్ పర్ఫార్మర్ అవార్డు మరియు మోహన్ కృష్ణకు యాక్టివ్ పెర్ఫార్మర్ అవార్డులను మరియు ప్రశంసా పత్రాలను జనోవెక్స్ కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ .వి జయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తి. నాదెండ్ల, ప్రో ఛాన్సర్ ఎం ద్వారకానాథ్, వి భాగాధిపతి డాక్టర్ ఎస్ .పద్మ మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# ఆలయాల్లో నూతన సంవత్సర సందడి



ఆలయాలలో భక్తులతో కిక్కిరిసిన జనం

**గుర్రంకొండ, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని అన్ని ప్రముఖ ఆలయాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. ఉదయం నుండీ సాయంత్రం వరకూ భక్తులతో ఆలయాలు కిక్కిరిశాయి. నూతన సంవత్సరం సంధర్భంగా ఆలయాలను రంగురంగుల విధ్యుత్‌దీపాలతో అలంకరించారు. 2026వ సంవత్సరం ప్రజల అందరి జీవితాలలో వెలుగులు నింపాలని భక్తులు కోరుకొంటూ ఆలయాల్లో మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. తరిగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వర స్వామి ఆలయం, బురుజుపల్లిలో ఉమామహేశ్వరస్వామి ఆలయం, చెర్లోపల్లెలో రెడ్డెమ్మకొండ ఆలయం, గుర్రంకొండలో పోలేరమ్మగుడి ఆలయం, ఇంధిరమ్మకాలనీలో సాయిబాబాగుడి ఆలయంలలో భక్తులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు.

# ఘనంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు



**చిట్వేలి, జనవరి 1, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. అన్ని దేవాలయాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. స్థానిక కంపసముద్రం గుడ్లవారిపల్లి నందు శ్రీ స్తంభారాయుడు ఆలయంలో ఈ వేడుకలు గొప్పగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేక పూజలు, అలంకారాలు చేపట్టారు. మహిళలు పొంగళ్ళు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పెద్దలు చెక్కభజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బత్తిన రాజగోపాల్ రెడ్డి, బత్తిన నరసింహారెడ్డి మరియు దేరంగుల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరుకు చెందిన విశ్వనాథం ధర్మపత్ని పద్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు శుభాకాంక్షలు వెల్లువ







**బద్వేలు ,జనవరి 1, ప్రభాతవార్త .**

ఆంగ్ల నూతన సంవత్సరం జనవరి 1 నీ పురస్కరించుకుని గురువారం పలువురు అధికారులు, నాయకులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు స్థానిక టిడిపి కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అక్కడ కేక్ కట్ చేసి విజయమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజయమ్మను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూనూతన సంవత్సరంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు, అధికారులు కృషిచేయాలన్నారు. విజయమ్మకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర, డైరెక్టర్ చిన్ని సుబ్బారావు , బద్వేలు అర్బన్ సిఐ లింగప్ప, ఎస్సై సత్యనారాయణ, రూరల్ సీఐ కృష్ణయ్య, గోపవరం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, గోపవరం జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ రంతు గోపాల్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కనమర్లపూటి ప్రసాద్, పోరుమామిళ్ల సిఐ, ఎస్ఐలు ఉన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన పీలేరు ఆర్.డి.ఓ శ్రీనివాస్

**పీలేరు జనవరి 01 ప్రభాతవార్త:**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి పీలేరు ఆర్.డి.ఓ శ్రీనివాస్ గురువారం నగిరిపల్లిలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు మండలం పీలేరు పట్టణంలో రెవెన్యూ డివిజన్ నూతన కార్యాలయాన్ని ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. ఆర్.డి.ఓ గా శ్రీనివాస్ భాధ్యతలు స్వీకరించారు. నూతన సంవత్సరం ను పురస్కరించుకుని ఆర్.డి.ఓ శ్రీనివాస్ పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని నగిరిపల్లి గ్రామంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్.డి.ఓ వెంట తహసీల్దార్ శివ కుమార్ ఉన్నారు.



# దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 1, ప్రభాతవార్త:**

స్థానిక కూరగాయల మార్కెట్ నందు గురువారం ఉదయం నూతన సంవత్సరం సందర్భంగా దస్తుమియా అండ్ సన్స్ షేక్ ఖాదర్ వలీ మరియు ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ దొడియం అఫ్జల్, చలపతి రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా ఉపాధ్యక్షులు ఖలీల్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. తెదేపా ఉపాధ్యక్షులు ఖలీల్ మాట్లాడుతూ దివ్యాంగులలో చాలా మంది పేదవారు ఉన్నారు. అలాంటి వారికి, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనందకరమైన విషయమని కొనియాడారు. దస్తుమియా అండ్ సన్స్ షేక్ ఖాదర్‌వలీని ఆదర్శంగా తీసుకొని మరికొందరు దాతలు ముందుకు వచ్చి దివ్యాంగులను ఆదుకోవాలని కోరారు. ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావులు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఏటా రంజాన్ పండగ మరియు గ్యారమీ పండగ సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేస్తున్న షేక్ ఖాదర్ వలీ ఎల్లప్పుడూ సమాజ సేవా కార్యక్రమాలకు ముందు ఉంటారన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలపడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లప్పుడు దేవున ఆశీస్సులు, చల్లని దీవెనలు ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా కోఆర్డినేటర్ ఏనాక్, దివ్యాంగుల నాయకులు రషీద్, యథార్థుడు, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారవంలో నూతన సంవత్సర సందడి..

**కడప కార్పొరేషన్ జనవరి 1 ప్రభాతవార్త:**



కడప శిల్పారామంలో నూతన సంవత్సరము సందర్భంగా శిల్పారామం జనసంద్రముగా మారింది సాయంత్రం 4.30 నిమిషాలకు చిత్తూరు జిల్లాకు చెందిన బైరెడ్డిపల్లి రాజేష్ బృందం మరియు కడప డాన్సర్లతో పల్లె జానపదాలు శాస్త్రీయ నృత్యాలు తో సినీ నృత్యాలతో ప్రేక్షకులు అల్లరింపజేసినయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్ కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.